గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ నూతి రామమోహన రావు

<u>క్రిమినల్ అప్పీల్ నెం. 596/2015</u>

-

<u>ఉత్తర్వు:</u>

ప్రభుత్వము తరపు ప్రాజ్ఞులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు ప్రతివాదులు- నిందితుల తరపు ప్రాజ్ఞులు న్యాయవాది వాదనలు విన్నాము, మరియు వారి అంగీకారముపై, నేడు ఈ వ్యాజ్యమును అంతిమ నిర్ణయం కొరకు తీసుకొనబడినది.

ఐ.పి.సి. 149 చదువబడు సెక్షన్లు 148, 324, మరియు 506ల క్రింద శిక్షింపతగు నేరములపై, నింధితులు ఎ-1 నుండి ఎ-7 లు పాల్పడినట్లు ప్రభుత్వము కేసు పెట్టినది. ఎల్కతుర్తి, మండల్ రెవెన్యూ అధికారి సమక్షమున,ఎ-1 మరియు పి.డబ్ల్యు-1 మధ్య భూ వివాదము పెండింగులో ఉన్నట్లు కన్పించుచున్నది.ఈ భూ వివాదము వలన,ఎ-1 కక్షపెట్టుకున్నట్లు మరియు అందువలన ఎ-2 నుండి ఎ-7లతో కలసి పి.డబ్ల్యు-1 కు గుణపాఠం నేర్పాలనీ ప్రణాళిక వేసినట్లు కనిపించుచున్నది, మరియు ఆ ప్రకారం 26-02-1999న సుమారు 02:30 గంటలకు,పి.డబ్ల్యు-1 మరియు అతని బంధువు, మోటారు సైకిలు పై వారి పొలానికి వెళ్తుండగా, వారిని ఎ-3 మరియు ఎ-4లు కొంత సేపు వెంటాడినారు, మరియు దారిలో ఆపినారు మరియు ఇంతలో, జీపులో ఎ-1 స్థలం వద్దకు వచ్చినాడు మరియు అందరూ కలసి పి.డబ్ల్యు-1 ను కొట్టినారు.అతను వెళ్లి,పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు, దర్యాప్తు చేసి నిందితునిపై

అభియోగాలు మోపినట్లు, పి. డబ్ల్యు-1 యొక్క వ్యాజ్యము.ప్రభుత్వము తరపున 11మంది సాక్షులను పరీక్షించినట్లు ,ఎక్జిబిట్లు పి-1 నుండి పి-8 వరకు కూడా గుర్తించబడినవి.ఎక్జిబిట్-పి-1 లోని పరస్పర విరుద్ధమైన వాటిని, ఫిర్యాదును, సాక్షుల తరపున ఎక్జిబిట్లు డి-1, డి-2 మరియు డి-3గా గుర్తింపబడినవి.

హుజూరాబాద్,గౌరవనీయ మొదటి తరగతి అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్, మొత్తము సాక్ష్యములను జాగ్రత్తగా పరిశీలించెను.ముఖ్యంగా, పి.డబ్ల్యు-7, మెడికల్ ఆఫీసర్ తేదీ. 26-02-1999 న సుమారు 05.00 సాయంత్రం, పి.డబ్ల్యు-1 ను పరీక్షించినట్లు మరియు 1 నుండి 3 గాయములను గుర్తించినట్లు, నుదిటిపై ఎడమ ప్రక్క, కుడినడుము పైన మరియు వెనుక మధ్యన కమిలిన గాయములున్నట్లుగా అవి స్వాభివికంగా, సామాన్యమైనవని, మరియు మొద్దు బారిన వస్తువు వలన అవి కారణమై ఉండ వచ్చునని,వాంగ్మూలమిచ్చెను.

తన పరీక్షకు ముందు 10/20 గంటల క్రితం గాయములుగా కనుగొనబడినవి. పి.డబ్ల్యు-1 పైన గాయములకు సంబంధించి ఎక్జిబిట్-పి-6 గాయ ధృవ పత్రము జారీ చేయబడినది.ప్రతిపరీక్ష సమయంలో, అతివేగంగా మోటారు సైకిలు నడుపుతున్న వ్యక్తి దాని నుండి జారీ పడినట్లైతే, ఎక్జిబిట్.పి-6 లో కనుగొనబడిన గాయములు, ఆ గాయములుగా గుర్తించే అవకాశమున్నదని, పి.డబ్ల్యు.7 అభిప్రాయపడెను.బయటికి తేబడిన ఇతర వైరుధ్యముల దృష్ట్యా, నేరము చేయుటలో ఉపయోగించిన, తాను స్వాధీన పర్చుకున్న వ్యాజ్య ఆస్థి అనగా కర్రలు గురించి,పి.డబ్ల్యు-

10 వాంగ్మూలములో పేర్కొనెను మరియు తాను దానిని తన స్థానంలో వచ్చియున్న పి.డబ్ల్యు.11కు స్వాధీన పర్చెను. కానీ, నేరము చేయుటలో వాడినట్లు ఆరోపించబడిన కర్రలను పి.డబ్ల్యు 10 తనకు స్వాధీనము చేయలేదని , పి.డబ్ల్యు -10 పేర్కొనేను మరియు పి.డబ్ల్యు.11 వ్యాజ్య ఆస్థిని కోర్టులో పెట్టలేదని మరియు అందువలన స్వాధీన పంచనామాలోని పంచుల సాక్ష్యుల సాక్ష్యము పరిగణనలోనికి తీసుకొనవలదు.

ప్రాజ్ఞులు మేజిస్ట్రేటు వాదన సరియైనదే మరియు న్యాయమైనది.వ్యాజ్యము నందలి ఈ దృష్టి కోణము రీత్యా, కోర్టులో ప్రవేశ పెట్టబడని కర్రలు ఏవైతో ఉన్నవో, వాటిని వాడుట ద్వారా నేరము జరిగినదా అను అనుమానము కోర్టు ఆలోచనలో నిరంతరం ఉండుట వలన, నిందితులు నిర్ధోషులుగా బయటపడుటకు అర్హులు మరియు ప్రాజ్ఞులు అదనపు మొదటి తరగతి మేజిస్ట్రేట్, హుజూరాబాద్ యొక్క నిర్ధోషులుగా బయటపడు ఉత్తర్వును తల క్రింద చేయుటకు ఏ సమర్ధనీయమైన కారణము నేను చూడలేకున్నాను. అందువలన, ఈ అప్పీలులో ఏ యోగ్యత కనుగొనలేకున్నాను.ఆ ప్రకారంగా, దానిని కొట్టివేయుచున్నాను

ఆ క్రమములో, పెండింగ్ లో ఉండే ఏ ఇతర పిటిషన్లు కూడా కొట్టివేయబడతాయి

____________________

03.06.2015

న్యాయమూర్తి నూతి రామమోహన్ రావు